www.netifocusnews.com
# నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
## తెలంగాణ జిల్లాలు
బుధవారం 06, నవంబర్ 2024 పేజీలు: 04



## ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కలెక్టర్
# ఆకస్మిక తనిఖీ

ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు, నవంబర్ 05:

**మంగళవారం జిల్లా కలెక్టర్ అండ్** మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. మరిపెడ మండలం చిల్లంచెర్ల, రాంపూర్, దంతాలపల్లి, పెద్దముప్పారం,పెద్ద వంగరలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను, పెద్ద వంగర అంగన్వాడీ కేంద్రాల ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలని, కేంద్రాలలో మౌలిక వసతులు త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, సౌకర్యాలు కల్పించాలని, సన్నరకం, దొడ్డు రకం, కేంద్రాలలో రైతులకు పూర్తి అవగాహన కల్పిస్తూ కొనుగోలు చేపట్టాలని, రైతు యొక్క ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, తదితర అంశాలను ఆన్లైన్లో వెంటనే నమోదు చేయాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు మ్యచ్చుర్, వచ్చే విధంగా ఎలా చర్యలు తీసుకోవాలో అవగాహన మిగతా 2లో..



## తెలంగాణ టూరిజాన్ని
# విస్తరించాలి
### అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు..

- **పర్యాటక రంగంలో పెట్టుబడుల లక్ష్యంగా లండన్లో స్టాల్ ఏర్పాటు**

అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్, నవంబర్ 5:

లండన్లో జరుగుతున్న వరల్డ్ ట్రావెల్స్ మార్కెటింగ్లో అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి నవంబర్ నెల 5, 6, 7 తేదీల్లో జరిగే ప్రతిష్టాత్మక వరల్డ్ ట్రావెల్ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ప్రపంచ నాలుమూలల నుంచి వచ్చే పర్యటకులకు రాష్ట్రంలోని అద్భుతమైన ప్రదేశాలు చరిత్ర వారసత్వం సంపద గురించి తెలుసుకునేలా తెలంగాణ పర్యాటక శాఖ ఈ వరల్డ్ మిగతా 2లో..






## విజయవంతంగా కొనసాగుతున్న ఉచిత కంటి వైద్య శిబిరం

2లో..





నేటి ఫోకస్ న్యూస్
బుధవారం 06, నవంబర్ 2024









# తెలంగాణ టూరిజాన్ని విస్తరించాలి

(మొదటిపేజీ తరువాయి..)

ట్రావెల్ మార్కెట్ లో తెలంగాణ ప్రభుత్వము స్టాల్‌ను ఏర్పాటు చేయడం జరిగినది. దీనిని తెలంగాణ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించడం జరిగినది. ఆయా దేశ పర్యాటక మంత్రులు విదేశీ ప్రతినిధులు గ్లోబల్ టూరిజం బోర్డు ఉన్నంతస్థాయి హెూటల్ యజమా నులు ట్రావెల్స్ అండ్ హాస్పిటల్ నిపుణులు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన పర్యాటక స్టాల్ ను వీక్షించడం జరిగినది తనంతరం వారితో పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు భేటీ అయి తెలంగాణ రాష్ట్రంలో టూరిజం మరియు హాస్పిటాలిటీ రంగంలో పెట్టుబడు లపై సాధ్యమయ్యే విధంగా చర్చలు జరపడం జరిగినది. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కుచ్చుకుల్లా రాజేష్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# విజయవంతంగా కొనసాగుతున్న ఉచిత కంటి వైద్య శిబిరం

**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్, నవంబర్ 5:** అచ్చంపేట పట్టణంలో అనూష ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో శంకర్ నేత్రాలయ వారి సారథ్యంలో ప్రముఖ పారిశ్రామికవేత అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత జలంధర్ రెడ్డి సహకారంతో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం మూడోరోజు విజయవంతంగా కొనసాగుతుంది. ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ డా.అనురాధ ట్రస్ట్ చైర్ పర్సన్ సూచన, సహకారంతో అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని ప్రజలు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఉచిత కంటి వైద్య శిబిరం సందర్శించి చికిత్స అందుతున్న వివరాలను తెలుసుకున్న శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ చైర్మన్ బిర%శీ% మాధవరెడ్డి ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, నాయకులు కృష్ణ రెడ్డి, భీమయ్య, చక్రు, శిబిరం నిర్వాహకులు రేనయ్య, తదితర పాల్గొన్నారు.





# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

(మొదటిపేజీ తరువాయి..)

కల్పించాలన్నారు, ప్రభుత్వ సూచనల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సెంటర్ నిర్వాహకులు నిర్వహించాలని ఆదేశించారు, ధాన్యం కొనుగోలాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు, రైస్ మిల్లర్లు సహకరించాలని, జిల్లా వ్యాప్తంగా (226) కేంద్రాలు కొనసాగుతున్నాయని, పెద్దవంగర అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి పిల్లలకు అందిస్తున్న పోషక ఆహార వివరాలు అడిగి తెలుసుకున్నారు, శ్యామ్, మ్యామ్, పిల్లల కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ మధుసూదన్ రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డి ఎస్ ఓ ప్రేమ్ కుమార్, సెంటర్ నిర్వాహకులు సంబంధిత తహసీల్దారులు తదితరులు పాల్గొన్నారు.



# హనుమాన్ దేవాలయ తృతీయ వార్షికోత్సవ కరపత్రికను ఆవిష్కరించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి (సదాశివపేట్ టౌన్) నవంబర్ :5**

సదాశివపేట పట్టణంలోని మద్దికుంట చౌరస్తాలో నెలకొల్పినటువంటి శ్రీ వైష్ణవి మాత, హనుమాన్, ద్వాదశ జ్యోతిర్లింగ దేవాలయము తృతీయ వార్షికోత్సవ ఆహ్వాన కరపత్రికను ఈరోజు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తన నివాసంలో పులిమామిడి రాజు తన కరకమలములచే ఆవిష్కరించారు. తదుపరి శ్రీ హరిచంద్ర మహారాజ్ మాట్లాడుతూ తేది 13-11-2024 బుధవారం నుండి తేది 15- 11-2024 శుక్రవారం వరకు శ్రీ హరి చందర్ పూర్వమఠం నుండి శ్రీ వైష్ణవి హనుమాన్ ద్వాదశ జ్యోతిర్లింగముల వరకు 51 కలశములతో శోభాయాత్ర జరుగుతుందని, 13వ తేదీ రోజు గోపూజ, గజారోహణం, గణపతి పూజ, అగ్ని ప్రతిష్ట, గణపతి హెూమం, జరుగుతుందని, 15 వ తేదీన ఆవాహిత దేవత పూజ, మహా రుద్రాభిషేకం, శ్రీ రుద్ర హెూమం, పూర్ణాహుతి, మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమములు జరుగుతాయని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీశ్రీశ్రీ అవధూత గిరి మహారాజు బర్దిపూర్, శ్రీశ్రీ దేవగిరి మహారాజ్ ముంగి స్వాములు



విచ్చేయుచున్నారని తెలియపరిచారు. తదుపరి పులిమామిడి రాజు మాట్లాడుతూ దైవ చింతన అనేది మనిషికి ఉల్లాసాన్ని, ఆనందాన్ని మరియు భక్తి పరవశాన్ని కలిగిస్తుందని అన్నారు. ఇట్టి భగవత్ కార్యక్రమంలో భక్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పత్రికా ముఖంగా కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఫుల్ సింగ్ మహారాజ్, లక్ష్మణ్, శివకుమార్ ముదిరాజ్ మరియు పి.ఎం.ఆర్ యువసేన నాయకులు రాగం అనిల్, నల్ల ఆనంద్ (చిన్న), రాము, అఖిల్, నరేష్, మనోజ్, సోమ శంకర్, మునిపల్లి రమేష్ మొదలగు వారు పాల్గొన్నారు.



# పాన్ మసాలా గుట్కా ఉత్పత్తులను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు : సీఐ గట్ల మహేందర్ రెడ్డి

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు నవంబర్ 05**

కొడకండ్ల మండలం,మొండ్రాయి గ్రామంలో మంగళవారం పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో బొడ్రాయి వద్ద కందుకూరి శీను అనే వ్యక్తి అనుమానాస్పదంగా కనపడగా అతను పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా అతనిని పట్టుకొని విచారించగా అతని వద్ద ప్రభుత్వ నిషేధిత గుట్కా ఉన్నాయని తెలపడంతో అతనిని విచారించిగా అతని వద్ద 1,19,700 రూపాయల విలువ గల గుట్కా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ గుట్కా స్వాధీనంలో ప్రతిభ కనబరిచిన ఎస్సై చింత రాజు,కానిస్టేబుల్స్ రఘుపతి,బిక్షపతిలను సీఐ అభినందించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రభుత్వ నిషేధిత గుట్కా ఉత్పత్తులను ఎవరు విక్రయించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# కుల సోదరులు కులగనన కార్యక్రమంలో పాల్గొనాలి

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి (సదాశివపేట్ టౌన్) నవంబర్ : 5**

సదాశివపేట మండలంలోని ప్రతి గ్రామంలో ఉన్నటువంటి కురుమ కుల సోదరులకు నమస్కరిస్తూ తెలియజేయడమేమనగా రేపు అనగా 6 తేది బుధవారం నుండి జరగబోయే కులగనన కార్యక్రమంలో మన కుల సోదరులు ప్రతి ఒక్కరు కూడా కుల గణన కార్యక్రమంలో పాల్గొని మన కులం పేరు అడిగిన సమయంలో BC B కురుమ అని స్పష్టంగా రాయించుకోవాల్సిందిగా కోరుతున్నాం కొదరు పేరు పక్కన యాదవ్ అని రాసుకోవడంతో కురుమ జనాభా సరైన సంఖ్య రావడం లేదు అదే మాదిరిగా BC B లో ఉన్న మనము BC D లోకి వెళ్ళవలసి వస్తుంది కావున ప్రతి ఒక్కరు కూడా ఇది మంచి అవకాశం గా భావించి ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఒక్కరు కూడా కురుమ BC B అని రాయించుకోవాల్సిందిగా కోరుతున్నాం



కొంతమంది ఉన్ని గొల్ల గా పిలువబడే వారు మరి కొందరు పత్తి గొల్ల అని పిలువబడే వారు కూడా ప్రతి ఒక్కరు కూడా కురుమ కిందికే వస్తారు ఉన్నిగొల్ల పత్తి గొల్ల అని పిలిచేవారు వారి కులవృత్తి గొర్రెలు మేకలు కాపరులు వారి మహిళలు ఎడమ కొంగు వేస్తారు మరి యాదవులు అని పిలువబడే వారు ఎర్రగోళ్ల వారు మాత్రమే యాదవులు వారి కులవృత్తి ఆవులు బర్రెలు కాపరులు యాదవ మహిళలు కుడి కొంగు వేస్తారు మరి మనము కురుమ జాతి లో పుట్టి యాదవ పేరు ఎందుకు చెప్పుకోవాలి మన అమ్మ నాన్న పేరు కాకుండా పక్కవారి పేరు చెప్తే ఎలా ఉంటది దయచేసి మనందరం కూడా అర్థం చేసుకొని మన కులం పేరు తప్పు చెప్పకుండా సరైన కులాన్ని చెప్పి సర్వే కి వచ్చే వారికి కూడా సహకరించి మన జనాభాను కూడా సరైన సంఖ్య చూపించవలసిన అవసరం ఉంటుంది కావున మనం రాయించే సమయంలో అందరం కూడా గుర్తించుకొని BC B కురుమ అని రాయించవలసిందిగా కోరుతున్నాము

# గార్మి షరీఫ్ గందోత్సవాల్లో వేడుకల్లో పాల్గొన్న 2వార్డు కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజు

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ నవంబర్ 5**



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డ్ సాయి నగర్ కాలనీలో మైనార్టీ నాయకులు నిర్వహిస్తున్న 11వ గార్మి షరీఫ్ గంగా ఉత్సాహాల్లో వార్డు కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజు వారి బృందము ఈ వేడుకల్లో పాల్గొని కాలనీ వాసులకు అదేవిధంగా మైనార్టీ సోదరులందరికీ అన్నదాత సహాయం కోసం 12 వేల రూపాయలను ఇచ్చి వారికి అన్నదానంతో పాటు గందోస్తవ ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో సాయి నగర్ కాలనీ మైనార్టీ నాయకులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 8 నతెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ కార్యాలయభవన ప్రారంభోత్సవంలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలి

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి (సదాశివపేట్ టౌన్)నవంబర్ :5**

ఈ నెల 8న తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ కార్యాలయ భవన ప్రారంభోత్సవంలో జిల్లాలోని ఆర్యవైశ్య సంఘం నాయకులు. కుల బాంధవులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని



జయప్రదం చేయాలని ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షురాలు పురం రజిని కృపాకర్ మంగళవారం నాడు ఒక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 8వ తేదీ శుక్రవారం నాడు పదకొండు గంటలకు హైదరాబాదులోని లకిడికాపూల్ ఆరో అంతస్తు ఆర్బిఐ ఎదురుగా రాష్ట్ర సంఘ అధ్యక్షురాలు కల్వ సుజాత గుప్త చైర్పర్సన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఆర్యవైశ్య కార్పొరేషన్ కార్యాలయ ప్రారంభోత్సవంలో జిల్లాలోని ఆర్యవైశ్య సంగం నాయకులు. కుల బాంధవులుపెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

# నెలల తరబడి వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్న క్వారీ కార్మికులు

### నిబంధనలు అమలు చేయకుండా కార్మిక చట్టాల ఉల్లంఘనకు పాల్పడుతున్న క్వారీ యజమాన్యాలు

### అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కు ఎఐసిటియు నాయకుల ఫిర్యాదు

మహబూబాబాద్(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 05

జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రానైట్ క్వారీలు,కంకర క్రషర్ మిల్లుల్లో పనిచేస్తున్న కార్మికులకు నెలల తరబడి వేతనాలు ఇవ్వకుండా యాజమాన్యాలు వెట్టిచాకిరి చేయిస్తున్నారని ఎఐసిటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్రిపెల్లి మొగిలి, జాటోత్ బిచ్యానాయక్ లు ఆరోపించారు. క్వారీ, క్రషర్ కార్మికుల సమస్యలపై మహబూబాబాద్ లో మంగళవారం అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కేసముద్రంలో వారు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న క్వారీలు, క్రషర్ మిల్లుల్లో పనిచేస్తున్న కార్మికుల పరిస్థితిని తెలుసుకునేందుకు ఈనెల 3, 4 తేదీల్లో మా కార్మిక సంఘం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించినట్లు




తెలిపారు. ఈ సర్వేలో కార్మికులకు మూడు నుంచి ఆరు నెలల వేతనాలను క్వారీ యాజమాన్యాలు ఇవ్వడంలేదనే విషయాన్ని గుర్తించినట్లు వారు తెలిపారు. ఆరు నెలలుగా వేతనాలు లేకుండా కార్మికులతో వెట్టిచాకిరీ చేయిస్తున్నారని ఆరోపించారు. క్వారీలో పని వదిలిపెట్టి వెళితే బకాయి ఉన్న వేతనాలు ఇవ్వకపోవడంతో నెలల తరబడి వేతనాలు ఇవ్వకున్నప్పటికీ అలాగే క్వారీల్లో పనిచేయాల్సిన దుస్థితి కార్మికులకు నెలకొందని చెప్పారు. అలాగే కార్మిక చట్టాలను క్వారీల్లో, క్రషర్ మిల్లుల్లో అమలు చేయడంలేదని అన్నారు. కార్మికులకు నియామకపత్రాలు ఇవ్వడంలేదని, క్వారీలో మేస్త్రీ, జాకీ విధానాలను అమలు చేస్తూ కార్మికులకు రావాల్సిన ప్రయోజనాలను అందకుండా యాజమాన్యాలు కుట్రలు పన్నుతున్నాయని ఆరోపించారు. జాకీల పేరుతో దినసరి కూలీలుగా పరిగణిస్తూ ఏళ్ల తరబడి కార్మికులతో వెట్టిచాకిరీ చేస్తున్నారని దుయ్యబట్టారు. కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్, బీమా సదుపాయాలను అమలు చేయడంలేదని తెలిపారు. సెలవు రోజుల్లోను అదనపు పనిని చేయిస్తూ శ్రమదోపిడీ చేస్తున్నట్లు ఆరోపించారు. కార్మికుల శ్రమను దోచుకుంటూ యాజమాన్యాలు కోట్ల రూపాయలు సంపాదిస్తున్నప్పటికీ కార్మికులకు మాత్రం వేతనాలు సకాలంలో ఇవ్వకపోవడంతో పండుగలకు కూడా పస్తులుంటున్న దయనీయ పరిస్థితి నెలకొందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రానైట్ క్వారీల్లో, క్రషర్ మిల్లుల్లో కార్మికులకు ప్రతీ నెల వేతనాలను చెల్లించే విధంగా, చట్టాలను పకడ్బందీగా అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# అమరవీరుల స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడుదాం







తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 05

పట్టణ కేంద్రం లోని అనేక హామీలు ఇచ్చి ప్రజల ఓట్ల ద్వారా అధికారంలోకి వచ్చిన కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీలు హామీల నిలబెట్టుకోవడంలో విఫలమై నందున అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో సమరశీల పోరాటాలు నిర్వహించాలని సిపిఐ( ఎంఎల్) మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. ఈ ముఖ్యఅతిథిగా హాజరైన రవి మాట్లాడుతూ నవంబర్ 01 నుంచి 09 వరకు అమరవీరుల సంస్థల వారోత్సవాల్లో భాగంగా డివిజన్ కేంద్రమైన తొర్రూరులో మాస్ లైన జెండా ఆవిష్కరించి అనంతరం ఆయన ప్రసంగి ంచారు. ఈ కార్యక్రమానికి మాస్ లైన్ డివిజన్ నాయకులు ఊడుగుల రాములు అధ్యక్షులు వహించారు. దేశంలో పెరిగిపోతున్న పేదరికం నిరుద్యోగం ఆకలి చావులు వలసలను నివారించడానికి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం వాటిని గాలికి వదిలేసిందన్నారు. మతం పేరుతో కులం పేరుతో ప్రజల మధ్య చిలికలు తీసుకొచ్చి ప్రజలను పరస్పరం అనుమానంతో ఘర్షణలు పడేవిధంగా భావోద్వేగాలను రెచ్చగొడుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ అమలు కావటం లేదన్నారు. దానిపై ప్రజలను కూడగట్టి విశాల ఐక్య ఉద్యమా లను తీవ్రతరం చేయనున్నామని అన్నారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తోరూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ.. వర్గ పోరా టాలను చేసి పేదల రాజ్యాన్ని స్థాపించడం కోసం అమరవీరుల స్ఫూర్తితో ముందుకు రావాలని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తొర్రూరు దంతాలపల్లి పెద్దవంగర సం యుక్త మండలాల సహాయ కార్యదర్శి సెగ్గం యాకయ్య, నెల్లికుదురు సంయుక్త మండలాల కార్య దర్శి జక్కుల యాకయ్య తోపాటు మండల నాయ కులు కొమ్మనబోయిన వెంకన్న, కేశవులు, గద్దల వెంకటయ్య సంతోష్ యాకయ్య, వెంకన్న, పద్మ సాయిలు పాల్గొన్నారు.




# మాజీ సర్పంచుల ఆత్మహత్యల పాపం గత ప్రభుత్వానిదే

### బిఆర్ఎస్ హయాంలోనే సర్పంచుల బిల్లుల పెండింగ్

### వారితో బలవంతంగా పనిచేసిన వైనం

### ఏళ్ల తరబడి బిల్లులు ఇవ్వకుండా వాళ్ళ ఆత్మహత్యలకు కారణమైంది

### మీ హయాంలో ఇగొట్టిన బిల్లులకు మళ్లీ మీరే ఆందోళన చేయడం విడ్డూరం

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి శ్రావణ్

గత పది సంవత్సరాలుగా పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉన్నటువంటి సర్పంచులు పార్టీ మీద నమ్మకం పెట్టుకుని ఏళ్ల తరబడి వాళ్ల సొంత ఆస్తులు అమ్ముకొని గ్రామ అభివృద్ధి కోసం పాటుపడ్డారు. అప్పటి బిల్లులు ఏడాది కిందటి దాకా ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వకపోగా పెండింగ్లో పెట్టి నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం పై బురద చల్లడం సిగ్గుచేటుగా ఉంది వాళ్ల ప్రభుత్వ హయాంలో పని చేసిన సర్పంచులకు వాళ్లే బిల్లులు ఇప్పించకపోగా రోడ్ల మీదికి వచ్చి ఆందోళన చేయడం విచిత్రంగా ఉంది. కాంట్రాక్టర్లకు సర్పంచులకు డబ్బులు ఇవ్వని గత సర్కార్ ఇప్పుడు సర్కస్ చేస్తుంది.

# ఘనంగా నాగుల చవితి వేడుకలు

తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 05



నాగుల చవితి సందర్భంగా తొర్రూరు డివిజన్ కేంద్రంలో వెంకటాపురం రోడ్డులో గల నాగేంద్ర స్వామి పుట్ట వద్ద భక్తులు మంగళవారం ఉదయం తెల్లవారుజాము నుండి మొక్కులు చెల్లించుకున్నారు. పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు చేశారు. పుట్ట వద్ద మొక్కులు చెల్లించుకున్న భక్తులకు 9వ వార్డు మున్సిపాలిటీ కౌన్సిలర్ చకిలెల అలివేణి నాగరాజు సాకారం తో చకిలేల మణిరాజ్, ఫణిరాజ్ దంపతులు భక్తులకు అన్న ప్రసాదం అందజేయడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో నాగేంద్ర స్వామికి పూజలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని, సుమారు 500 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.